అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 25, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :40 | పేజీలు :05

శభాష్ శ్రీతేజ్

- అంతర్జాతీయ సదస్సులో ప్రతిభచాటిన మాటేటి శ్రీతేజ్
- అమెరికాలో అవార్డు గెలుచుకున్న తెలుగుతేజం
- తల్లిదండ్రుల స్వస్థలం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు

04

పలుగు, పార పట్టి

పని చేసిన కలెక్టర్

- ఉపాధి హామీ పనుల పరిశీలన
- పని స్థలంలో కూలీలకు వసతులపై ఆరా

05

నేలకొరిగిన మావోయిస్టు కీలక నేత

- ఎన్‌కౌంటర్‌లో అంకేశ్వరం సారయ్య హతం

తల్లడిల్లిన తరాలపల్లి

- మూడు దశాబ్దాలకుపైగా విప్లవోద్యమంలోనే..
- సారయ్యపై రూ.25 లక్షల రివార్డు
- ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి కాల్పుల మోత
- ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి

05

మావోయిస్టు పార్టీ కీలక నేత అంకేశ్వరం సారయ్య అలియాస్ సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళీ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. మూడు దశాబ్దాలకపైగా విప్లవోద్యమంలో కీలకంగా పనిచేసిన సారయ్య ఇవాళ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో నేలకొరిగాడు. విప్లవాల పోరుగడ్డ హన్మకొండ జిల్లా కాజీపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన అంకేశ్వరం సారయ్య నార్త్ తెలంగాణ స్పెషల్ జోన్ కమిటీ (ఎన్‌టీఎస్‌జెడ్‌సీ) మెంబర్‌గా కొనసాగుతున్నారు. – అక్షరదర్బార్, వరంగల్

చీఫ్ విప్ రేసులో నాయిని!

- మంత్రివర్గ విస్తరణతోపాటు, ఛీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవుల భర్తీ..
- మరోసారి తెరపైకి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే పేరు..
- గతంలోనూ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ రేసులో ఉన్నట్లు ప్రచారం..
- సీనియర్ నేతకు సముచిత గౌరవం దక్కనుందనే టాక్

02

రాజేందర్‌రెడ్డికి కేబినెట్ హోదా పోస్టు !

మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. త్వరలోనే కొత్తగా మరో నలుగురు మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. నాలుగు మినిస్టర్ పోస్టులతోపాటు డిప్యూటీ స్పీకర్, ఛీఫ్ విప్ పదవులు కూడా భర్తీ చేయాలని అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. కేబినెట్ హోదా గల ఛీఫ్ విప్ పదవి ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే.. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేరు మరోమారు తెరపైకి వచ్చింది. గతంలో పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ రేసులో ఉన్నట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. అనేక ఏండ్లుగా డీసీసీ అధ్యక్షుడిగా ఉండటం, అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీని ధీటుగా ఎదుర్కొంటున్న విషయాన్ని పార్టీ గుర్తించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఛీఫ్ విప్ పదవిని రాజేందర్‌రెడ్డికి కట్టబెట్టేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. సామాజిక సమీకరణాలు, మరేదైనా ఇతర కారణాలతో ఈ పదవి చేజారితే పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ పోస్టు దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా నాయిని రాజేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు సముచిత స్థానం కల్పించేందుకు రెడీ అయ్యారని పార్టీలో టాక్ వినిపిస్తోంది.
– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఆశావహుల్లో హైటెన్షన్

- కేబినెట్ విస్తరణ కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్
- ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం
- ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో స్థానం !
- రాష్ట్రంలో ఆరు మంత్రి స్థానాలు ఖాళీ..
- ఇందులో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం

03

- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

03

పోలీసుల గౌరవం పెంచాలి

మంగళవారం
25.03.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

చీఫ్ విప్ రేసులో నాయిని!

- రాజేందర్ రెడ్డికి కేబినెట్ హోదా పోస్టు !
- మంత్రివర్గ విస్తరణతోపాటు, ఛీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవుల భర్తీ..
- మరోసారి తెరపైకి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే పేరు..
- గతంలోనూ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ రేసులో ఉన్నట్లు ప్రచారం..
- సీనియర్ నేతకు సుముచిత గౌరవం దక్కనుందనే టాక్

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. త్వరలోనే కొత్తగా మరో నలుగురు మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. నాలుగు మినిస్టర్ పోస్టులతోపాటు డిప్యూటీ స్పీకర్, ఛీఫ్ విప్ పదవులు కూడా భర్తీ చేయాలని అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. కేబినెట్ హోదా గల ఛీఫ్ విప్ పదవి ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే.. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేరు మరోమారు తెరపైకి వచ్చింది. గతంలో పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ రేసులో ఉన్నట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. అనేక ఏండ్లుగా డీసీసీ అధ్యక్షుడిగా ఉండటం, అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీని ధీటుగా ఎదుర్కుంటున్న విషయాన్ని పార్టీ గుర్తించినట్లు సమాచారం. ఈక్రమం లోనే ఛీఫ్ విప్ పదవిని రాజేందర్‌రెడ్డికి కట్టబెట్టేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. సామాజిక సమీకరణాలు, మరేదైనా ఇతర కారణాలతో ఈ పదవి చేజారితే పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ పోస్టు దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా నాయిని రాజేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు సముచిత స్థానం కల్పించేందుకు రెడీ అయ్యారని పార్టీలో టాక్ వినిపిస్తోంది.

ధీటైన నేతగా గుర్తింపు

అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ నాయిని రాజేందర్‌రెడ్డి మూడు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం శ్రమించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం కీలకంగా వ్యవహరించారు. ఆరు జిల్లాలుగా విడిపోయిన క్రమంలో ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యే పదవితోపాటు పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, ఆపై ఓరుగల్లులో బీఆర్ఎస్ హవా నడిచిన కాలంలోనూ రాజేందర్‌రెడ్డి పార్టీని వీడలేదు. ప్రతిపక్షం గా పదేండ్ల సంక్షోభ సమయం లోనూ ధైర్యంగా నిలబడి కేడర్‌లో భరోసా నింపుతూ ముందుకుసాగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక సైతం విపక్షాలు చేసే కామెంట్లను అంతే స్థాయిలో తిప్పికొట్టి ధీటైన నేతగా రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. మరోపక్క అసెంబ్లీ సమావే శాల్లోనూ ప్రతిప క్షాలకు తనదైన స్టైల్‌లో గట్ట సమా ధానం చెబుతూ అనతికాలంలోనే అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యంలో నాయిని రాజేందర్‌రెడ్డికి ఛీఫ్ విప్ పదవి వరించనున్నట్లు సమాచారం.



నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్

- సూపర్వైజర్, ప్యాకర్ కు షోకాజ్ నోటీసులు
- కేంద్ర ఔషధ గిడ్డంగిలో ఆకస్మిక తనిఖీ

అక్షరదర్బార్, వరంగల్: విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ రంగశాయిపేటలోని యూపీహెచ్ సీ ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్)ని మంగళవారం ఆమె ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అన ధికారికంగా విధులకు గైర్హాజరైన సూపర్ వైజర్ నాగమణి, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జి క్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజనీర్ ను జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

అక్షర దర్బార్,శాయంపేట : ఆదివారం రోజున సాయంత్రం శాయంపేట ఎస్ఐ జక్కుల పర మేశ్వర్ సిబ్బంది మైలారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామంలోని చల్లా అమ రేందర్ ఇంటి ముందు కొందరు వ్యక్తులు పేకాట (మూడుముక్కలాట) అడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వెంటనే అక్కడికి వెళ్ళి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రూ.17,520 నగదు, 6 సెల్ ఫోన్లు, పేకాట ముక్కలని స్వాధీన పర్చుకొని, కేసు నమోదు చేసినట్లు శాయంపేట ఎస్సై పరమే శ్వర్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కుమా రస్వామి, శ్రీనివాస్, ఖలీల్, ప్రసాద్, రాజు ఉన్నారు

వన్ నేషన్- వన్ ఎలక్షన్ తో దేశానికి మేలు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరంగి సంతోష్

అక్షర దర్బార్, పరకాల : ఒకే దేశం ఒకే ఎన్నిక దేశానికి మేలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పరకాల పట్ట ణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశానికి చాలా మేలు జరుగుతుందని పలుమార్లు ఎన్నికలు నిర్వహించడంతో దేశంపై ఆర్థిక భారం పడడంతో పాటు సమయం వృధా అవుతుందని అన్నారు. వాటిని తగ్గించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తేవడానికి కృషి చేస్తు న్నారని తెలిపారు. తరచూ ఎన్నికలు రావడం వలన ఎన్నికల కోడ్ ఉండడంతో ఆయా రాష్ట్రాల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయకుమార్, మార్త బిక్షపతి, సంగా పురుషోత్తం, దంచనాల సత్యనారా యణ, మారేడుగొండ భాస్కరాచారి, ఆకుల రాంబాబు, బూ త్ అధ్యక్షులు మరాఠి నరసింగరావు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, ఉడుత చిరంజీవి, బీరం రాజిరెడ్డి, గాజుల రంజిత్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ యోజనను గ్రామాల్లో అమలు చేయాలి

బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత

అక్షర దర్బార్, పరకాల : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పక్కా ఇండ్లు పంపిణీ చేయాలని కోరుతూ దామెర మండల బిజెపి అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కల్పనకు వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్, పిఏసిఎస్ డైరెక్టర్ మాదారపు రతన్ కుమార్, ఓ బి సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చందర్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ కొట్టె రమేష్, కో కన్వీనర్ గండు ముఖేష్, సీనియర్ నాయకులు గువ్వ సాంబయ్య, ఆలేటి పోషాలు, దామెర పృథ్వీరాజ్, శక్తి కేంద్ర ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు అందజేత

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్ర మంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్లే మలహల్రావు, సమన్వయ సమితి నాయకులు పర్నం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అక్షర దర్బార్, శాయంపేట : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. శాయంపేట ఎస్సై సిబ్బందితో శాయంపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మందారిపేట వైపు నుండి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ ని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

లారీ డ్రైవర్లు సమయపాలన పాటించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద యం 7 గంటల నుంచి 9 గంటల వరకు, సాయం త్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హోల్డింగ్ పాయింట్స్ లో చెక్ పోస్టులలో లారీ లు నిలిపి కేటాయించిన సమయంలోనే రోడ్డుపైకి రావాలని పేర్కొన్నారు. లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్, పార్కింగ్ విధానం తదితర అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఘనంగా అవయుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్, దుగ్గొండి/నర్సంపేట/నల్లబెల్లి/చెన్నారావుపేట : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అవియుక్త్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేసి మితా యిలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పిసిసి సభ్యులు రామానంద్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి. వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు ఎర్రలబాబు చిట్యాల తిరుపతిరెడ్డి గోపాల్ నాయక్, బక్కి అశోక్, హరిబాబు పాల్గొన్నారు.

లారీ, కారు ఢీ

అక్షర దర్బార్, భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని చాయ్ విహార్ సమీపంలో సిద్దిపేట– హనుమకొండ రహదారిలో లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామగుండెం పట్టణానికి చెందిన కనకపూడి కర్ణాకర్(58) సోమవారం (తెల్లవారితే మంగళవారం) మధ్య రాత్రి ఎల్కతుర్తి వైపు నుండి హుస్నాబాద్ కు కారులో వెళ్తున్నారు. ఎదురుగా ములకనూరు వైపు నుండి వస్తున్న లారీ, కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కరుణాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు.



ఆశావహుల్లో హైటెన్షన్

- కేబినెట్ విస్తరణ కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
- ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం
- ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో స్థానం !
- రాష్ట్రంలో ఆరు మంత్రి స్థానాలు ఖాళీ..
- ఇందులో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణలో కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో స్థానం లభించనున్నట్లు సమాచారం. ఈమేరకు ఏఐసీసీ.. రాష్ట్ర కోర్ కమిటీ నుంచి వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలను సేకరించింది. కేబినెట్ రేసులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రి పదవి దక్కే ఛాన్స్ ఉంది. ఇక బీసీలో ఆది శ్రీనివాస్, వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఎస్సీలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా రాష్ట్రంలో ఆరు మంత్రి స్థానాలు ఖాళీగా ఉండగా, ఇందులో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మైనార్టీలకు ఛాన్స్ ఇస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది.

ఢిల్లీలోనే ఆశావహులు

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సోమవారం ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. కేబినెట్ విస్తరణపై చర్చించేందుకే వీళ్లను హైకమాండ్ ఢిల్లీకి పిలిపించింది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే అన్ని జిల్లాల్లో మంత్రులు ఉంటే పార్టీకి కలిసొస్తుందని హైకమాండ్ భావిస్తోంది. ఉగాది పండుగ తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని సమాచారం అందుతోంది. మార్చి 27తో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి. ఆ తర్వాత ఉగాది రోజున లేదంటే పండుగకు ఒకరోజు అటు ఇటుగా కేబినెట్ విస్తరణ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉగాదిలోపే మంత్రివర్గంపై తుది నిర్ణయం తీసుకోవాలని హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి ప్రయత్నంగా ఆశావహులతోపాటు తెలంగాణకు చెందిన పలువురు ముఖ్య నేతలు హస్తిన బాట పట్టారు.

పోలీసుల గౌరవం పెంచాలి

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హన్మకొండ/ఆత్మకూర్: పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా నిజాయితీగా అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తొలిసారి అత్మకూర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, వివిధ రికార్డు గదులను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనితీరుతో పాటు,స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదలైన వివరాలను ఇన్స్‌స్పెక్టర్ సంతోష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలన్నారు. ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ భూపాలపట్నం ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ సతీష్‌బాబు పాల్గొన్నారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పీఎస్ పరిధిలోని కంఠాత్మకూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సీపీ తనిఖీ చేశారు.

2025 సెప్టెంబర్ డెడ్ లైన్

కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి

అధికారులకు కలెక్టర్ సత్య శారద ఆదేశం

అక్షరదర్బార్, వరంగల్ : సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరం లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో 16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి స్థాయిలో పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్స ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డీఈ శ్రీధర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్, తహసీల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి పాల్గొన్నారు.

మంగళవారం
25.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

దుగ్గొండి వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు

అక్షర దర్బార్, దుగ్గొండి : ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు అందజేశారు. గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాంబాబుకు రూ.60వేలు, ఇమ్మడి కుమారస్వామికి రూ.60వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి గొప్పుల నరసింహ స్వామి ఆశాల ఐలయ్య వలిగె సురేష్ సోమిడి బిక్షపతి పింగిలి రవి ఆ సాలా రవి వలిగే రాజేశ్వరావు కట్టయ్య రాజు రాజాలు జనార్దన్ రాజేష్ యూత్ ప్రెసిడెంట్ పొన్నం మమ్ముటి మహబూబ్ మంద అజయ్ కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు

మహిళా సాధికారత పై అవగాహన సదస్సు

అక్షర దర్బార్, మల్హర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలంలోని తాడిచెర్ల జడ్.పి.హెచ్.ఎస్ మరియు మల్లారం అంగన్వాడి సెంటర్లో బాలల హక్కుల పై, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఐసిడిఎస్, మహిళా సాధికారత కేంద్రం ,సఖి కేంద్రం, వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పథకాలు సుకన్య సమృద్ధి యోజన , బేటి బచావో బేటి పడావో, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్, బాల్యవివాహాల నిర్మూలన వంటి పలు చట్టాలను వివరిస్తూ, మహిళలు సాధికారతను సాధించుటకు సంపూర్ణంగా అవగాహనను కల్పించారు. ఈ సందర్భంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా ,చిన్నపిల్లల సమస్యల పరిష్కారం కోసం 1098, వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం 14567, మహిళా సమస్యల పరిష్కారం కోసం 181 టోల్ ఫ్రీ నెంబర్లకు, సైబర్ క్రైమ్ సమస్యలు వస్తే 1930 ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి , మహిళా సాధికారత ఇన్చార్జి మిషన్ కోఆర్డినేటర్ అనూష, జెండర్ స్పెషలిస్ట్ మమత, సఖి సరిత,అంగన్వాడి టీచర్స్ , కిశోర బాలికలు మరియు గర్భిణీలు, బాలింతలు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



శభాష్ శ్రీతేజ్

- అంతర్జాతీయ సదస్సులో ప్రతిభచాటిన మాటేటి శ్రీతేజ్
- అమెరికాలో అవార్డు గెలుచుకున్న తెలుగుతేజం
- తల్లిదండ్రుల స్వస్థలం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాటేటి శ్రీతేజ్ అమెరికా దేశంలో జరిగిన మిస్సిస్సిప్పి 89వ వార్షిక సమావేశంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ఉత్తమ ఓవరాల్ ప్రెజెంటేషన్ విభాగంలో అవార్డును సాధించాడు. సోలనేషియస్ క్రాప్స్ ఇన్ఫెక్టింగ్ ప్లెటో ప్లాస్మాస్, సీడ్ ట్రాన్స్ మిషన్ ఎపిడెమియోలాజికల్ ఇన్ సైట్స్ అనే అంశాన్ని ప్రదర్శించి ప్రసంగించారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడమే అరుదైన అవకాశం కాగా.. అలాంటి విశ్వవేదికపై తెలంగాణతేజం తళుక్కున మెరవడం, అవార్డును స్వంతం చేసుకోవడంతో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మూలాలు మహబూబాబాద్ జిల్లాలోనే...

మాటేటి శ్రీతేజ్ కుటుంబం మూలాలు మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడురు మండలకేంద్రంలోనే ఉన్నాయి. చిన్నగూడురుకు చెందిన వీరి కుటుంబం నేత వృత్తి కోసం ఉపాధిని వెతుక్కుంటూ కాగజ్ నగర్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. శ్రీతేజ్ తండ్రి మాటేటి ఏకాంబ్రం బహుముఖ ప్రజ్ఞాశాలిగా సుపరిచితులు. విద్యావంతునిగా, ప్రభుత్వఉద్యోగిగా, ఉద్యోగ సంఘాల నాయకునిగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం గిరిజన సంక్షేమ గురుకులాల విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా హైదరాబాద్లో పనిచేస్తున్నారు. మాటేటి ఏకాంబ్రం-పద్మజ దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం కాగా పెద్దకుమారుడు శ్రీకర్ హైదరాబాద్ లో గుగూల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్గా పనిచేస్తున్నారు. రెండో కుమారుడు శ్రీతేజ్ అంతర్జాతీయ స్థాయి సదస్సులో ప్రతిభ చాటారు. ప్రాథమిక విద్యాభ్యాసం కుమరంబీం జిల్లాలోని ఆసిఫాబాద్లో కొనసాగింది. పంజాబ్ లౌల్లి యూనివర్సిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశాడు. తర్వాత ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ ఫలక్ నా లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశాడు. అమెరికాలోని మిస్సిస్సిప్పి యూనివర్సిటీలో రూ.60 లక్షల ఫెలోషిప్ మంజూరుకాగా రీసెర్చ్ కోసం వెళ్లాడు. గతంలోనూ ఇటలీలోని దోహాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులోనూ శ్రీతేజ్ పాల్గొని ప్రసంగించారు. చిన్న వయస్సులోనే వివిధ సందర్భాలు, సమావేశాల కోసం శ్రీతేజ్ 18 దేశాల్లో పర్యటించారు.

బాధితులకు భరోసా

- బాధితులకు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,తొర్రూరు : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడ్డ బాధితులకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కూలీలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న 15 కుటుంబాలు, చర్లపాలెం గ్రామంలో 3 కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పరామర్శించి 18 మంది బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... ఉపాధి కోసం కూలి పనికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెంది, పలువురికి తీవ్రంగా గాయాలు కావడం బాధాకరమన్నారు. ఈ సంఘటన తనను ఎంతో బాధ వేసిందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, ధర్మారపు మహేందర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, పెద్ది ప్రవీణ్ గౌడ్, అబ్బాస్, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఛలో మానుకోటను జయప్రదం చేయాలి

ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్

అక్షర దర్బార్,తొర్రూరు : గిరిజనుల హక్కుల సాధన కోసం ఈనెల 29న ఛలో మానుకోట కార్యక్రమాన్ని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలని, లంబాడీల మాతృభాష అయినా గోర్ బోలిని గుర్తించి రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ధరావత్ దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గిరి నాయక్, పాలిశెట్టి శ్రీనివాసరావు మరియు గిరిజనులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది పై దాడిని ఖండిస్తున్నాం

- బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఘనపురం ఆర్కే
- తొర్రూరు కోర్టు ముందు ప్లకార్డులతో న్యాయవాదుల నిరసన

అక్షర దర్బార్,తొర్రూరు : హైదరాబాద్ లో ఇజ్రాయిల్ అనే న్యాయవాదిపై దుండగుడి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తొర్రూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఘనపురం ఆర్కే తెలిపారు. న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ...తొర్రూరు కోర్టు ముందు ప్లకార్డులతో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు సిగ్గుచేటు అన్నారు. దుండగుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు వల్లపు మధుసూదన్, ముకుందారావు, పొడకంటి ఏకాంబరం, రఘురాం రెడ్డి, వల్లపు అయిలోని, భానోత్ లాలు, ధరావత్ నాగేష్, జెల్లా భాస్కర్, వెంకటేశ్వర్లు, యాకేందర్, గోపాల్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పలుగు, పార పట్టిన కలెక్టర్

- ఉపాధి హామీ పనుల పరిశీలన
- పని స్థలంలో కూలీలకు వసతులపై ఆరా

అక్షరదర్బార్, రఘునాథపల్లి : ఆయన ఓ జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని గోవర్ధన గిరి గ్రామ శివారులో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. ఇక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పని చేశారు. కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారని చెప్పారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలుపు తీసేందుకు వెళ్లి కానరాని లోకాలకు..

- వరి పొలంలోకి దూసుకెళ్లి లారీ బోల్తా..
- అక్కడే పనిచేస్తున్న ఇద్దరు కూలీల మృతి
- తల్లులను కోల్పోయిన పిల్లలు..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, టేకుమట్ల : రెక్కాడితేగాని డొక్కాడని కూలీలను మృత్యువు వెంటాడింది. లారీ రూపంలో రెండు నిండు ప్రాణాలను బలిగొంది. ఇరు కుటుంబాల్లోనూ తీరని దుఖాన్ని నింపింది. ఈ హృదయ విదారకమైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. టేకుమట్ల మండలంలోని రామకృష్ణపూర్ (టి)కి చెందిన మోకిడి పూలమ్మ(51) మోకిడి సంధ్య (30) మరికొంత మంది కూలీలలో కలిసి పొలంలో కలుపు తీసేందుకు వెళ్లారు. ఈక్రమంలో చిట్యాల మండలం శాంతినగర్ సమీపంలోని పత్తి మిల్లు నుంచి పత్తి గింజల లోడ్ తో టేకుమట్ల వైపు వస్తున్న లారీ రామకృష్ణపూర్ (టి) గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద ఉన్న వరి పొలంలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈక్రమంలో వరి పొలంలోకి దిగిన పూలమ్మ, సంధ్యపై లోడ్ లారీ పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ జేసీబీల సాయంతో లారీని బయటకు తీసి, స్థానికుల సాయంతో మృతదేహాలను చిట్యాల సీహెచ్సీకి తరలించారు. తమతో పనికి వచ్చిన కూలీలు తమ కళ్లముందే మృతి చెందడాన్ని తోటి కూలీలు జీర్ణించుకోలేక గుండెలు పగిలేలా రోదించడం పలువురని కంటతడి పెట్టించింది. సంధ్యకు ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా, పూలమ్మకు ఓ కూతురు, మానసిక వికలాంగురాలు ఉంది.

రైస్ మిల్లులో రేషన్ బియ్యం పట్టివేత

- వరంగల్ లోని ఓ రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు

అక్షరదర్బార్, నెల్లికుదురు: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్లులో సుమారు 430 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారంతో ఈ మిల్లుపై దాడి జరిపారు. లబ్దిదారుల నుంచి అక్రమంగా కొనుగోలు చేసి, వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి రైస్ మిల్లును తనిఖీ చేయడం జరుగుతుందని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు, రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డిపై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తల్లడిల్లిన తరాలపల్లి

- నేలకొరిగిన మావోయిస్టు కీలక నేత
- ఎన్‌కౌంటర్‌లో అంకేశ్వరం సారయ్య హతం
- మూడు దశాబ్దాలకుపైగా విప్లవోద్యమంలోనే..
- సారయ్యపై రూ.25 లక్షల రివార్డు
- ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి కాల్పుల మోత
- ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి

అక్షరదర్బార్, వరంగల్: మావోయిస్టు పార్టీ కీలక నేత అంకేశ్వరం సారయ్య అలియాస్ సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళీ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. మూడు దశాబ్దాలక ుపైగా విప్లవోద్యమంలో కీలకంగా పనిచేసిన సారయ్య ఇవాళ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో నేలకొరిగాడు. విప్లవాల పోరుగడ్డ హన్మకొండ జిల్లా కాజీపేట మండలం తరాలపల్లి గ్రామానికి చెందిన అంకేశ్వరం సారయ్య నార్త్ తెలంగాణ స్పెషల్ జోన్ కమిటీ (ఎన్‌టీఎస్‌జెడ్‌సీ) మెంబర్‌గా కొనసాగుతున్నారు. 30 ఏండ్ల కింద అడవి బాట పట్టిన ఆయన మావోయిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. అంకేశ్వరం సారయ్యపై ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించింది. ఎన్‌కౌంటర్‌లో సారయ్య మరణించారన్న వార్త తెలియగానే తరాలపల్లి తల్లడిల్లింది. ఆయన మృతితో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

వరుస ఎన్ కౌంటర్లు..

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో రెండు జిల్లాల నుంచి సంయుక్త బలగాలు మంగళవారం ఉదయం ఆపరేషన్ చేపట్టారు. ఉదయం 8 గంటలకే ఆ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా.. ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం అయినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. గత వారంలోనే రెండుసార్లు ఎన్‌కౌంటర్ జరపగా.. అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఒకరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక జవాన్ సహా 24 మంది నక్సలైట్లు మృతి చెందారు. ఇక అదే రోజు రెండోసారి జరిగిన కాల్పుల్లో ఆరుగుగు మావోయిస్టులు ప్రాణాలు విడిచారు. అయితే తాజాగా దంతెవాడ జిల్లాలో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915